


# నవభూమి జిల్లా అనుబంధం

15 ఫిబ్రవరి,2025 శనివారం పేజిలు:7

www.epaper.navabhoomi.in


# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

## ❑ జయంతి వేడుకల్లో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 15:** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం, తెలంగాణా భవన్ లో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడి సోదరులతో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. బంజారాల అభ్యున్నతి కోసం మహనీయుడు సేవాలాల్





మహారాజ్ ఎంతో కృషి చేశారని, సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించుకున్నామన్నారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నామని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని



తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి 'మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశామని, గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు ఎస్టీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సీఎంఎస్టీఈఐ వంటి కార్యక్రమాలను చేపట్టాం అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేసినతెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,



మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, మదన్ లాల్, మెచ్చ నాగేశ్వరరావు, ఆర్.జె.సి కృష్ణ, బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, రూరల్, అర్బన్, జిల్లా గిరిజన లంబాడి సోదరులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, మధిర నియోజకవర్గ నాయకులు సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య, రంగిశెట్టి కోటేశ్వరరావు, ఇటికల శ్రీనివాస్, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు నాయక్, ఎల్లంకి సత్యనారాయణ, చావా వెంకట రామారావు, ముత్యాల సత్యనారాయణ, ముత్యాల వెంకటప్పారావు, ధరావత్ మంగీలాల్, ఉన్నం వీరేందర్, గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

## ❑ ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.జిల్లా పరిధిలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు, కాలనీలు, ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ శనివారం ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శం

## ❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్దతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో లో జిల్లా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ మార్గం అనుసరణీయం: మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం-నవభూమి:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ మార్గం అనుసరణీయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం జింకలతండా కూడలి వద్ద సేవాలాల్ ఆలయ ఆవరణలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి. వేడుకలు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుమ్మల హాజరై భోగ్ బండారో పూజలు చేశారు. అనంతరం సేవాలాల్ మందిర నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ... సేవాలాల్ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పాలనలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. జగదాంబాదేవి ఆశీస్సులు పొంది సేవాలాల్ గిరిజన దేవుడయ్యాడని వివరించారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు బచ్చిక సెలవు దినం ప్రకటించిందని వెల్లడించారు. గిరిజనులు ఉద్యాన, కూరగాయలు, పండ్లు, పూల తోటలు సాగు చేయాలని సూచించారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు, కార్పొరేటర్లు లకావత్ సైదులు, కమర్తపు మురళి దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సాధు రమేశరెడ్డి, డీటీడీఓ విజయలక్ష్మి, ఎడి రోక్యా నాయర్ రామునాయక్, నంద్యా నాయక్, రాంబాబునాయక్, జగ్యానాయక్, మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పందిళ్ళపల్లిలో కులాంతర వివాహం చేసిన ముదిరాజ్ పెద్దలు



**చింతకాని, నవభూమి, ఫిబ్రవరి 15:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో ముదిరాజ్ పెద్దలు శనివారం కులాంతర వివాహం చేశారు. గ్రామానికి చెందిన లింగం రవి అత్తులూరి తేజశ్రీ ప్రేమించుకున్నారు. వీరిరువురు వేరువేరు కులస్తులు కాగా ఇరువురు కుటుంబ సభ్యులు ప్రేమ వివాహానికి ఒప్పుకోకపోవడంతో ప్రేమికులు చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబును ఆశ్రయించారు. దీంతో ప్రేమించుకున్న యువతీ, యువకుని తల్లితండ్రులను గ్రామ పెద్దలను పిలిచి వివాహానికి ఒప్పించారు. శనివారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఇరువురి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా వివాహం చేశారు. వరుడు లింగం రవి ముదిరాజ్ కులస్తుడు కాగా వధువు తేజశ్రీ దాసరి కులానికి చెందిన యువతి. ఈ కులాంతర వివాహానికి గ్రామ ప్రజలందరూ హాజరై ఆశీర్వదించారు. ఆలయ పూజారి మారుతి సత్యనారాయణ శర్మ, పూజారి మారుతి సురేష్ శర్మ వివాహ వేడుక జరిపించారు. ఈ కార్యక్రమంలో వరుడు తల్లిదండ్రులు లింగం వెంకటేశ్వర్లు, తల్లి నరసమ్మ, వధువు తల్లిదండ్రులు అత్తులూరి రామ నరసయ్య, తల్లి అరుణ, ముదిరాజ్ కుల పెద్దలు లింగం వెంకటేశ్వర్లు, సింగారపు వీరభద్రం, మేకల సత్యనారాయణ ,మేకల ప్రసాదరావు, ఈర్ల బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు బండ్ల రామయ్య, అత్తులూరి బ్రహ్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట ఫిబ్రవరి 15 నవభూమి:** హైదరాబాద్ గాంధీభవంలో శనివారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీప్ దాస్ మున్షి,ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణ పై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో పాల్గొన్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

# ఘనంగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ బంజారాల సంఘం సభ్యులు అందరు కలిసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హజరై సేవాలాల్ మహారాజ్ విగ్రహం వద్ద వారికి నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం

- టీఆర్వికెఎస్ నాయకులకు ఎన్పీడీసీఎల్ సిఎండి స్పష్ట మైన హామీ
- వివరాలందించిన టిఆర్వి కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్





**పాల్వంచ ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజెన్స్, ఇతర కార్మికులు ఎదురుకుంటున్న పలు సమస్యల పై సిఎండి తో సుదీర్ఘంగా చర్చించలు జరిపిన దరిమీల సానుకూలంగా స్పందించిన అయన తగిన రితిలో నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు టిఆర్వి కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని సిఎండి ఛాంబర్ లో టిఆర్వికెఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ కోడూరి ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు, కేవీ జాన్సన్ ల ఆధ్వర్యంలో ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ని కలువటం జరిగిందన్నారు. ఈ సందర్బంగా అయన ఈపిఎఫ్ టూ జిపిఎఫ్ సమస్య దీర్ఘకాలికంగా అపరిస్కృతంగా ఉన్నందున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్ధిక శాఖ, విద్యుత్ శక్తి శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి అతి త్వరలో తీసుకుని వెళ్లి పరిష్కారం చేయుటకు ప్రయత్నం చేస్తానని, అదే విదంగా ఆర్టిజన్స్ కన్వర్షన్ గ్రేడ్ చేంజ్ ఆర్టిజెన్స్ కన్వర్షన్ కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో టి జి ట్రాన్స్కో తో చర్చించి వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామని ముందుగా లేబర్ కమిషనర్ వద్ద జరిగిన ఒప్పందంలో భాగంగా అతి త్వరలో ఆర్టిజన్స్ అందరికీ గ్రేడ్ చేంజ్ చేయటానికి తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదే విదంగా కలెక్షన్ ఏజెంట్స్, (బిల్ కలక్టర్స్) ఎస్ పి ఎం వర్కర్స్ 2025 ఏప్రిల్ నెల నుండి జీతాలు పెంచెందుకు తగిన నిర్ణయాలు తీసుకుంటామని, స్పాట్ బిల్లర్స్ జీతాలు పెంచడంతో పాటు ప్రస్తుతం 15 రోజుల పని దినాలు మాత్రమే ఉన్నందున, 30 రోజుల పని దినాలుగా చేయుటకు నిర్ణయం తీసుకుంటామని, అన్ మ్యాన్డ్ వర్కర్స్ ను అతి త్వరలోఎన్పీడీసీఎల్ లో జేఎల్ఎం గా రిక్రూట్మెంట్ చేయబోతున్నామని,,అట్టి రిక్రూట్ మెంట్ లో అన్ మ్యాండ్ కార్మికులకు వెయిటేజీ మార్కులు ఇచ్చి వారికి కూడ న్యాయం చేస్తామని, ఎన్పీడీసీఎల్ లో సెక్యూరిటీ గార్డ్స్ గా పని చేస్తున్న వారికి ప్రస్తుతం అన్ స్కిల్డ్ వేతనం ఇస్తున్నామని, 2025 ఏప్రిల్ నుండి సెమీస్కిల్డ్ వేతనాలు ఇస్తామని, ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఐడి కార్డ్స్ ను అతి త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు. అదే విదంగా రియంబర్స్ మెంట్ పై కూడ త్వరలో టీజీ ట్రాన్స్కో తో సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటామని, తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేయుచున్న ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కొరకు సంస్థ ఆధ్వర్యంలోనే హైదరాబాదులో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించవలసిందిగా కోరగా దీనిపై టీజీ ట్రాన్స్కో వారితో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని, విధి నిర్వహణలో ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణిస్తే ఎస్బిఐ లో ఉద్యోగి సాలరీ అకౌంట్ ఉన్న ఎడల కోటి రూపాయలు ఇన్సూరెన్స్ వర్తించేటట్లు కోరగా ఎస్ బి ఐ వారితో చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, వారితో మౌనిక ఎం ఓయు చేస్తామని, అతి త్వరలో ఈ పాలసీని అందరికీ వర్తింప చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న అన్ మ్యాండ్ కార్మికులకు ఇన్స్యూరెన్స్ (టర్మ్ పాలసీ ) విధి నిర్వహణలో ప్రమాద వశాత్తు అన్ మ్యాన్డ్ కార్మికులు మరణిస్తే హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ద్వారా మరణించిన వారి కుటుంబ సభ్యులకు 30 లక్షలు అందచేస్తామని, ఎన్పీడీసీఎల్ లో పనిచేయుచున్న ఉద్యోగి చనిపోతే అతని కుటుంబానికి కోటి రూపాయలు అందజేసే విధంగా ఒక టర్మ్ పాలసీ తీసుకు రావలసిందిగా తాము కోరగా, అందుకోసం నాలుగు ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చలు జరుపుతున్నామని, అతి త్వరలో ఒక నిర్ణయం తీసుకొనున్నాట్లు స్పష్టమైన హామీ ఇచ్చారాని, అదే విదంగా ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు చెల్లించాలని లేని యడల, ఆర్టిజన్స్, ఓ అండ్ ఎం కార్మికులతో పాటు జెఏఓ క్యాడర్ వరకు ఒకే సారి చెల్లించాలని కోరగా దీని పై టీజీ ట్రాన్స్కోతో సంప్రదించినిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీఆర్వికెఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్పిడీసీల్ కంపెనీ కార్యదర్శి కరెంటు రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీజీ ట్రాన్స్క కంపెనీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునిందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర పాల్, ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు అజీజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నట్లు చారుగుండ్ల తెలిపారు.

# కార్మికుల సమస్యలపై జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్యను కలిసిన టీఇఇ 1104 నాయకులు





**పాల్వంచ ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** టీఇఇ 1104 యూనియన్ జెన్కో అధ్యక్షులు కేశబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా వారు కార్మికుల సమస్యల పై ఆయనతో చర్చించారు. లాంగ్ పెండింగ్ సమస్య గా ఉన్న ఈపీఎఫ్ టు జిపిఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఏడవ దశ పీఎల్ఎఫ్ కల్పించాలని, కేటీపీఎస్ పాత ప్లాంట్ లో 800 మెగా పవర్ ప్లాంట్ నిర్మించాలని కోరడం జరిగినదన్నారు. అదే విదంగా ఒకే క్యాడర్లో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు కొత్త శాంక్షన్ పోస్టు ఏర్పాటు చేసి, ప్రమోషన్ కల్పించాలని కోరడం జరిగిందన్నారు. కెటిపిఎస్ కాలనీలలో రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేయవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఆర్టిజన్ కార్మికులకు కూడ కేటీపీఎస్ హాస్పిటల్ లో వైద్యం అందించాలని కోరడం జరిగిందన్నారు. ఐదవ, ఆరవ దశ ల లో యాష్ లోడింగ్ దగ్గర డస్ట్ రాకుండా చూడాలని కోరడం జరిగిందన్నారు. తమ సమస్యల పై సానుకూలంగా స్పందించిన జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య ప్రభుత్వం, పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పరిష్కారించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్యను కలిసిన వారిలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘం సుధీర్, ఏడవ దశ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, యాకూబ్, ఐదవ దశ అధ్యక్ష కార్యదర్శులు గోపి, బిచ్చా, రమేష్, గండి రమేష్, చెరుక అశోక్, ఏసోబు, రామకృష్ణ, ఇస్లావత్ రాజేష్, నరేష్, సతీష్, శేషగిరి రావు, గణపతి ఉన్నారు

# సింధును ఘనంగా సన్మానించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన 4ది100 రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీయాలని అన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చిన ఇందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి 25000/- చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్, తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎం పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ సీనియర్ ప్లేయర్ ఎండి బాబ్జి తదితరులు ఉన్నారు


# పిఏసిఎస్ అధ్యక్షుల పదవీకాలం పెంపుపై హర్షం





**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 16 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల పదవీకాలం ఆరు నెలలు పొడిగించడంతో పిఏసిఎస్ అధ్యక్షులు,రైతులు ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తు హర్షం వ్యక్తం చేశారు. ప్రాథమిక సహకార సంఘాల కాల పరిమితి పూర్తి కావడంతో ప్రభుత్వ నిర్ణయంతో మరో ఆరునెలలు పొడిగింపు నకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఉత్తర్వులు జారీ చేయడంతో రైతాంగంహర్షం వ్యక్తం చేస్తు న్నారు.ఈ సందర్భంగా ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూర్ శ్రీనివాస రావు, పెద్దగోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి,రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకరాలకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని తెలిపారు.తమకు రైతులకు సేవ చేసే అవకాశం మరో ఆరు నెలలు ప్రభుత్వం పొడిగించినందుకు సంతోషంగా ఉందన్నారు

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం



**ములకలపల్లి ఫిబ్రవరి 15 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో పాములేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వాగు వద్ద స్వాధీన పరచుకుని ములకలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి, స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేయడం జరిగినది

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన









**ఖమ్మం ఫిబ్రవరి 15 నవభూమి:** నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న 57 సంఘాలు బలపరిచిన టీజేఏసీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి శనివారం ఖమ్మం నగరంలో విస్తృత పర్యటన చేశారు. ఖమ్మం నగరంలో ఉదయం మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భోజనం గ్రామ సమయంలో ఎస్సార్ అండ్ డీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శాంతినగర్ జూనియర్ కళాశాల ను సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ మూడు పర్యాయాలు గెలిచిన ఎమ్మెల్సీలు ఏ సమస్యను పరిష్కరించకపోగా ఇంకా తీవ్రతరం చేయడం మేధావులైన ఉపాధ్యాయులు అధ్యాపకులు ఆలోచించాల్సిందిగా కోరారు. తాను ఈ ప్రభుత్వము ఏర్పడిన వెంటనే 10479 భాషా పండిత పోస్టులను అప్డేట్ చేయించానని, టెట్ నిబంధనతోని సంబంధం లేకుండా సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పించానని, ఇంతకుముందే మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ ఇప్పించానని, ఇటీవల కాలంలో కేజీబీవీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి అదనపు 5 సీల్స్ వచ్చేలా కృషి చేశానని, అతి త్వరలో జీవో వస్తుందని తెలిపారు. ఎటువంటి అధికారం లేకుంటేనే ఇంత పెద్ద ఎత్తున సమస్యలను ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాను ఒకసారి నాకు ఎమ్మెల్సీగా గెలిపించి చట్టసభలకు పంపిస్తే వచ్చే దసరా నాటికి ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి అర్హత గల ప్రతి ఉపాధ్యాయుడికి లెక్చరర్లు డిప్యూటీ డిఈవోలు ఎంఈఓ లు పదోన్నతులకు అవకాశం కల్పిస్తానన్నారు. 2003 డీఎస్సీ వారికి 57/4 57/5 మేమోలను అమలు చేయించి 1 /9/ 25 నాటికి సిపిఎస్ రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు. జూనియర్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న వారికి మెరుగైన పి ఆర్ సి ఇప్పిస్తానని పేర్కొన్నారు. మోడల్ స్కూల్స్ గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో ఎయిడెడ పాఠశాలలో పనిచేస్తున్న వారందరికీ 010 పద్దు కింద నన్నెలా వేతనాలు ఇప్పిస్తామన్నారు. అత్యంత ముఖ్యమైన ఆరోగ్య కార్డులను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి హెల్త్ కార్డులను ప్రతి హాస్పిటల్ లో చెల్లుబాటు అయ్యేలా చూస్త నన్నారు. కెజిబివీ, సమగ్ర శిక్షా అభియాన్ కింద పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు 27, పురుష ఉద్యోగులకు 22

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

## ■ భద్రాచలం ఆర్డీవో దామోదర్





**భద్రాచలం ఫిబ్రవరి15 నవభూమి ప్రతినిధి:** ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు, బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడలో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. శనివారం నాడు భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమానికి వచ్చిన ఆర్డీవో మరియు ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపరకారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి

సంతసేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని,తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని,ఒక సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్ల కు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు.

చత్రపతి శివాజీ, గురునానక్ ,గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాలకు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు. అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్ ను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఏవో గనియ, దుమ్మగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఏటీడీవో అశోక్, బంజారా సంఘం నాయకులు బన్సీలాల్, కృష్ణ, గోవింద్, రంగ, బాలియా, హరిచంద్ర నాయక్, రాముడు, వీరన్న, శ్వేత, రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, బి వెంకటేశ్వర్లు, మాలోత్ కీమా, భూక్య సాయి కౌశిక్, దేవా, రవి, మోహన్లాల్, తార చంద్, నాగులు,బి వీరన్న, బిక్ష, బాలు, సరియా, వీరు నాయక్, మదర్, రాంబాబు, చిన్న అర్జీ, సింధు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు, విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ కేజీబీవీలో ఎలుకల దాడి ఘటనపై విచారణ జరిపించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్



**పాల్వంచ ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** చంద్రుగొండ కేజీబీవీలో విద్యార్థినుల పై జరిగిన ఎలుకల దాడి ఘటనపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మందా నాగకృష్ణ, బయ్యా అభిమన్యు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మందా నాగకృష్ణ, బయ్యా అభిమన్యు డిఈఓకు వినతి పత్రం అందచేసిన అనంతరం మాట్లాడుతూ చంద్రుగొండ మండలం లోని కేజీబీవీ బాలికల హాస్టల్ లో విద్యార్థులను బుధవారం రాత్రి నిద్రిస్తున్న క్రమంలో కాళ్లపై ఎలుకలు దాడి పై విచారణ జరిపించాలని అన్నారు . పరిశుభ్రత లేకుండా హాస్టల్లో ఎలుకల సంచారాన్ని పట్టించుకోకపోవడంతో విద్యార్థినీలపై ఎలుకలు దాడి చేస్తున్నాయని, స్థానిక అధికారులు హాస్టల్లో ఎలుకల సంచారాన్ని నివారించడానికి కావలసినటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత వెళ్లి పరిశీలించిన ఎలుకల నివారణకు కావలసినటువంటి చర్యలు తీసుకోలేదని, అలాగే హాస్టల్లో కోతులు సంచరిస్తూ విద్యార్థినీలను భయభ్రాంతులకు గురిచేస్తూ, విద్యార్థినీల దుస్తులతో ఆడుకుంటున్నాయన్నారు. కేజీబీవీలో ఈ సమస్యలను పరిష్కరించి, మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి బోడెబోయిన సాయి పాల్గొన్నారు

## శ్రీవెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

**ఎరుపాలెం, నవభూమి, ఫిబ్రవరి16 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో సర్వాంగాభిషేకం,స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.స్వామివారికి సాలగ్రామ మూల విరాట్ కు పంచామృతాలతో సర్వాంగాభిషేకం ఘనంగా నిర్వహించి వివిధ రకాలైన పుష్పాలతో, ముత్యాల కవచ అలంకారంతో శోభాయ మానముగా స్వామివారిని అమ్మ వార్లను అలంకరించి భక్తులకు దర్శనం కల్పించా రు.వివిధ గ్రామాలనుంచి వచ్చిన భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళు చేసిస్వామివారికి నివేదన సమర్పించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించా రు.స్వామివారి అన్నదాన భవనం నిర్మాణ దాత వెల్వడం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి- అన్నపూర్ణ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ సిబ్బంది ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రములు,ప్రసాదములు అందించారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు,ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి,సూపరింటెండెంట్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, అర్చకులు మురళి మోహన్ శర్మ,రాజీవ్ శర్మ, వెంకటరమణ,సుదర్శనశాస్త్రి, రఘురామకృష్ణ శాస్త్రి,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## నేడు కొత్తగూడెంలో టియుసిఐ జిల్లా మహాసభలు

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు
- ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి

**కొత్తగూడెం ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కొత్తగూడెం టియుసిఐ ఆఫీసులో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి కోరారు. ఆదివారం కొత్తగూడెం ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందన్నారు. ప్రారంభ ఉపన్యాసకులుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, ప్రధాన వక్తగా టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం, పార్టీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ ప్రసంగిస్తారన్నారు. ప్రధానంగా జిల్లాలో కార్మిక పునాది కలిగినటువంటి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నూతన కార్మిక సంఘమైనప్పటికీ, ఈ జిల్లా పారిశ్రామిక ప్రాంతమైనటువంటి మణుగూరు, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, గుండాల, టేకులపల్లి తదితర మండలాల్లో కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ మహాసభకు సింగరేణి, మున్సిపల్, గ్రామపంచాయతీ, కేటీపీఎస్, బిటిపిఎస్, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆటో అండ్ మోటార్, ప్రభుత్వ ఆసుపత్రులు, కస్తూరిబాగాంధీ, భవన నిర్మాణం, హమాలీ తదితర కార్మికులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ మహాసభలో ప్రధానంగా మోడీ కార్మివిధానాలకుకు వ్యతిరేకంగా చట్టసవరణలకు వ్యతిరేకంగా,




సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కొరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ముఖ్యమంత్రి హామీ ప్రకారం, రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేసి పోరాటాలకు సిద్ధం చేసేందుకు ఈ మహాసభలో చర్చించి పోరాట కర్తవ్యాలను రూపొందించు కొనేందుకు జరుగుతుందన్నారు. ఈ మహాసభలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు కోశాధికారి పెద్దబోయిన సతీష్, జిల్లా నాయకులు రాజశేఖర్ సుందర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

## తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పూర్తిచేయాలి

**చర్ల ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి తునికాకు సేకరణ కోసం నిర్వహించే టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తునికాకు కొమ్మ కొట్టే పనులు వెంటనే ప్రారంభించాలని చర్ల ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈ సందర్భంగా సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీలో రెండో పంటగా ఉన్న తునికాకు సేకరణ ద్వారా గిరిజన, గిరిజనేతర ప్రజలు ఉపాధి పొందుతారన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు టెండర్లు నిర్వహించడంలో, కొమ్మ కొట్టు పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. సకాలంలో కొమ్మ కొట్టు పనులు ప్రారంభించాలని లేనియెడల తునికాకు దిగుబడి తగ్గుతుందని ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు పంటకు ఆధారపడినటువంటి కూలి బతుకులు ఎంతోమంది ఉన్నారని ఆయన తెలిపారు. 2019 నుండి 2023 వరకు తునికాకు పెండింగ్ బోనస్ బిల్లులు అవకతవకలు జరిగి అర్హులైనటువంటి వాళ్లకు బోన అందలేదని దీనివలన చాలామంది అర్హులైన వాళ్లకు నష్టం జరిగిందని భవిష్యత్తులో అటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. పెరుగుతున్న టువంటి ధరలకు అనుగుణంగా తునికాకు కట్ట రేటు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలోరైతు సంఘం మండల నాయకులు మచ్చ రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఊడుగుల షారోను, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దొడ్డి హరి నాగ వర్మ, గిరిజనసంఘం నాయకురాలు వరదల వరలక్ష్మి, ఐద్వా మండల కార్యదర్శి పొడుపు గంటి సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు

## పాండురంగాపురంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

- పాల్గొన్న రమేష్ రాథోడ్



**పాల్వంచ ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి పాండురంగాపురంలో శనివారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ సేన నాయకులు అంగోత్ నగేష్, ఇస్లావత్ బాలు, గుగులోత్ భద్రు, బానోత్ భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్,( ట్రైబల్ వెల్ఫేర్ ) టీఎస్ టి డబ్ల్యూ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శి రాములు నాయక్, హిరణ్ గాంధీ ఏటీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి, అనంతరం మహా బోగ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ పూజ కార్యక్రమం గోర్ శిక్వాడి రాష్ట్ర నాయకులు బానోత్ భోజ్య నాయక్ నిర్వహించారు, మహాత్మా గాంధీ కంటే ముందే అహింస, సత్యం పలకటం, గో సంరక్షణ, మత మార్పిడి చేయకుడదని, మందు.





మాంసానీకి దూరంగా ఉండాలని చెప్పిన మహా నీయుడు సేవాలాల్ మహారాజ్ అనీ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగోత్ నగేష్ అమ్మ మంగమ్మ జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపేందర్ ధర్మాసోత్, వెంకట్ బానోత్, మంగీలాల్ డిఈ కేటీపియస్, లక్ష్మోజీ, ఇస్లావత్ దేవి మాజీ సర్పంచ్, ఈశ్వర్ నాయక్, జబరులాల్, పంతులు, మాలోత్ హరిలాల్, వీరేందర్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు

# అనంతరామయ్యకు మంత్రి తుమ్మల ఘననివాళి



**ఏన్కూరు, నవభూమి, ఫిబ్రవరి 15 :** గుత్తా అనంతరామయ్య కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శనివారం నివాళులర్పించారు. మండల పరిధిలోని జన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి అనంతరామయ్య మృతి చెందిన సంఘటన తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్నారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుత్త వెంకటేశ్వరరావుని పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, ఖమ్మం కార్పొరేటర్ కాపర్తకు మురళి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ రైతుబంధు సమన్వయ సమితి సభ్యులు వెంకటేశ్వరరావు, వైరా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,వివిధ పార్టీల నాయకులు కరణం ప్రసాద్, మేడ ధర్మారావు, యంద్రాతి శ్రీను,బానోత్ రామారావు, రేగళ్ల నాగయ్య, జాగర్లమూడి సురేష్, శోభన్ నాయక్, నల్లమల శివకుమార్ పాల్గొన్నారు

# బంజారాలలో జ్ఞాన జ్యోతిని వెలిగించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 15:** బంజారాలలో జ్ఞాన జ్యోతిని వెలిగించిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఖమ్మం లీగల్ సెల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరేళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్ లో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్గరు హింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారని పేర్కొన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారన్నారు. సేవలాల్ ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మందడపు శ్రీనివాసరావు, తౌఫిక్, తొండపు వెంకటేశ్వర %శ్రీ%రావు, సుగ్గుల వెంకట్ గుప్తా, తాళ్లూరి దిలీప్ చౌదరి, గద్దల దిలీప్, ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్, దారవత్ వీరన్న, రవీందర్ నాయక్, ప్రసాద్ నాయక్, వరుణ్ నాయక్, రాందాస్ నాయక్, భూక్యా నాగేశ్వరావు, అరవింద్, జైదీప్, కోపిల రవికుమార్, ఇందిర, నంధిత, దుర్గ, హరి నాయక్, వెంక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ సిఐ రాహుల్ దేవ్‌ను అభినందించిన సురేందర్ రెడ్డి

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి ,ఫిబ్రవరి 15 :** ఆల్వాల్సి సి ఐ రాహుల్ దేవ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ప్రతినిధి బృందం అభినందించారు . శనివారం వారు మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ ఉత్తమ పోలీస్ అవార్డు పొందినందుకు శాలువులతో సత్కరించి శుభాభివందనములు తెలిపారు

# పాల్వంచ బంజారా భవన్‌లో ఘనంగా
# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు







**పాల్వంచ ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధిలోని బొల్లోరిగూడెం లో గల బంజారా భవన్ లో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆరాధ్య దైవానికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బంజారా భవన్ బంజారా భవన్ కమిటీ సభ్యులు, కుల పెద్దలు, యువకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

పాల్వంచ లోని దమ్మపేట సెంటర్ లో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని బీజేపీ గిరిజన మోర్చ నాయకుడు భట్టు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి బీజేపీ గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ పూల మాలవేసి కొబ్బరికాయలు కొట్టి ఆ మహనీయుడి సేవలను ఉద్యమాల చరిత్ర ను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రశాంత్ నాయక్ మాట్లాడుతు సుమారు మూడు శతాబ్దాల క్రితమే అమాయక బంజారాల కోసం, గిరిజనుల కోసం, బలహీన వర్గాల కోసం విదేశీయులతో వీరోచితంగా పోరాడిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. ఆ రోజుల్లోనే విదేశీయులు మన దేశం మీద పెత్తనం కోసం కులాల చిచ్చు పెట్టి మతమార్పిడులకు పాల్పడుతుంటే, మతమార్పిడులకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని, విదేశీయులు చేసిన కుట్రలను భగ్నం చేస్తూ మన దేశ ప్రజలను చైతన్యం చేసిన గొప్ప నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. ముఖ్యంగా బంజారా జాతి కి దైవ స్వరూపుడని, వారి కోసం, సామాన్య ప్రజల కోసం అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ, వారిని ఆర్థికంగా రాజకీయంగా చైతన్య పరుస్తూ ఆంగ్లేయుల మీద అనేక పోరాటాలు చేసిన చరిత్ర శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దని అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి న ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని, అదేవిధంగా అసెంబ్లీ, పార్లమెంట్ భవనంలో శ్రీ సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలన్నారు. ఈ దేశ ప్రజల్లో ఎంతో చైతన్యం కలిగించిన సంత్ సేవాలాల్ మహారాజ్ చరిత్ర అన్ని రాష్ట్రాల లోని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా రాము నాయక్, గుగులోత్ వెంకట్ నాయక్, గుగులోత్ కిరణ్ నాయక్, గుగులోత్ వీరన్న నాయక్, వాంకుడోత్ ధనుష్ నాయక్, గుగులోత్ రావేందర్ నాయక్, భట్టు అశోక్ నాయక్, భట్టు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి
# అండగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు

■ **మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**



**అశ్వారావుపేట టౌన్ ఫిబ్రవరి 15 నవభూమి:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబానికి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టణంలోని చిన్నంశెట్టి బజారుకు చెందిన మన్యం శివ ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడుని ఆశ్రయించగా మన అశ్వారావుపేట, మున్నూరు కాపు సంఘం వాట్సప్ గ్రూపుల ద్వారా విరాళాలను సేకరించి రూ.50 వేల రూపాయలను శనివారం బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో సాకార పరపతి సంఘం అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, పసుపులేటి రామస్వామి నాయుడు, కట్టా శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, మట్లకుంట కామేష్, కర్నాటి నాగేశ్వరరావు, తిరునాటి సంజయ్, ఉపేందర్ రావు, రఘురాం, సాయి తదితరులు పాల్గొన్నారు

# మిరపకు గిట్టుబాటు ధర కల్పించాలి



**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 15:** తల్లాడ మండలంలో పలుచోట్ల తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మిర్చి కల్లాల వద్ద రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఒక ఎకరం మిర్చి పండించడానికి సొంత భూమి ఉంటే 2,50,000 పైగా ఖర్చు అవుతుందని కౌలు రైతులకు అదనంగా కౌలు ఉంటుంది అనేక ప్రకృతి వైపరీత్యాలు చీడ పీడల తట్టుకొని ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు లేకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని ఒక్కొక్క ఎకరానికి 15 క్వింటాల లోపు మాత్రమే దిగుబడి వస్తుందని క్వింటాల్కు 13000 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఒక్కో ఎకరం సాగు చేసినా రైతుకు తన శ్రమతో పాటు లక్ష రూపాయలను నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే మిర్చి రైతులను ఆదుకోవాలని నాపెడ్ ద్వారా క్వింటా 25 వేలకు కొనుగోలు చేయాలి అని అన్నారు ఈనెల 18వ తేదీన ఉదయం 9 గంటలకు కలెక్టర్ ఆఫీస్ ఖమ్మం వద్ద జరిగే ధర్నాను మిరప రైతుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య కొమ్మినేని వెంకటేశ్వరరావు సూద హనుమంతరావు చెన్ను భాస్కర్ పిన్ని వీరయ్య గోవింద్ వీరయ్య గోవింద శీను గోవింద నరసయ్య మాగం వెంకటేశ్వర్లు సుంకర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించిన, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సభ్యులు



**భద్రాచలం పిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** నిరుపేద కుటుంబాలకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ అండగా నిలుస్తుంది. ఆర్థికంగా వెనకబడ్డ పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు మందులు తోపాటు వస్త్రాలను అందించిన దిశ కమిటీ సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అనేక రకాల సేవా కార్యక్రమాలతో ముందుంటున్న దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు శనివారం పట్టణంలోని ఏఎంసి కాలనీలో 6 నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందించారు ఈ సందర్భంగా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ మా సంస్థ జాతీయ అధ్యక్షులు అయిన బివి రాజు ఉపాధ్యక్షురాలు అయినా కళ్యాణిల ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు యువతలకు జరిగే అన్యాయాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే కాకుండా సంక్రాంతి దసరా ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక క్రీడా పోటీలను నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందిస్తున్నామని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆర్థికంగా వెనుకబడ్డ పేద కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని లక్ష్యంతో పట్టణంలో ఏఎంసి కాలనీలో ఆరు కుటుంబాలకు నిత్యవసర వస్తువులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులను సైతం అందించామని తెలిపారు. భవిష్యత్తులో తోటి సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు దిశా ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు

## కరెంట్ షాక్‌తో చనిపోయిన బండి వెంకటమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



**ములకలపల్లి ఫిబ్రవరి 15 నవభూమి:** ములకలపల్లి మండలంలో సీతారాంపురం పంచాయతీ సుబ్బన్న పల్లి గ్రామం బండి వారి గుంపులో గత వారం రోజుల క్రితం కరెంట్ షాక్ తో చనిపోయిన బండి వెంకటమ్మ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు చనిపోయిన బండి వెంకటమ్మ కుమారుడు రాకేష్ కి మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయంతో పాటు బియ్యం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు,ములకలపల్లి మండల మాజీ జడ్పిటిసి భక్తుల అంజి,కరుటూరి కృష్ణ,కోండ్రు భాస్కర్, కొప్పుల రాంబాబు, మడకం శ్రీను, బండి ధర్మరాజు, గుర్రం కృష్ణ, అంజు, పద్మశ్రీ దుబ్బ సురేష్ బాబు దస్రు జ్యోతి పి ప్రసాద్, సాగర్, సున్నం శ్రీను, సున్నం లక్ష్మి, విజయ, దుర్గమ్మ గ్రామస్తులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు

■ జెఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** సంత్ శ్రీ సేవాలాల్ కేవలం బంజారాలకే కాదు హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ జీవిస్తున్న అందరికీ ఆదర్శప్రాయమని జెఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ అన్నారు. శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో శనివారం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జెఎన్టీయూ క్యాంటీన్ వద్ద శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర, భోగ్ బండార్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎన్టీయు ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ మాట్లాడుతూ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలన్నారు. బంజారాల ఆచార వ్యవహారాలను కాపాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించే బాధ్యతను నాడు సంత్ సేవాలాల్ తీసుకున్న కారణంగానే ఈరోజు వరకు బంజారా జాతి లోపల ఎటువంటి కన్వర్షన్స్ మత మార్పిడులు జరగకుండా ఉన్నాయని అన్నారు. జేఎన్టీయూ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సైదా నాయక్ మాట్లాడుతూ నేటి బంజారా విద్యార్థులు అందరూ కూడా, బంజారా సమాజం అంతా కూడా సంత్ సేవాలాల్ సాధనకై కృషి చేయాలని తెలిపారు. జేఎన్టీయూ సంత్ సేవాలాల్ జయంతిని ఇంత ఘనంగా నిర్వహించిన జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ టీమ్ ని అభినందించారు. మొదటిసారిగా జె ఎన్ టీ యు చరిత్రలో సేవాలాల్ జయంతినీ జయంతి రోజున ఇంత ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించి, మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలిపారు. బంజారా విద్యార్థులు అంతా బంజారా సమాజం అంతా, సంత్ సేవాలాల్ కలలుగన్న సమ సమాజం కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయ ప్రసాద్, మెకానికల్ విభాగాధిపతి రాంజీ, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స సమ్మిలాల్, కాంట్రాక్ట్ అధ్యాపకులు సురేష్ నాయక్, బాలకృష్ణ,శివకుమార్, శివారెడ్డి విద్యార్థులు సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, నితిన్, గగన్ కౌశిక్, తనూజ్, చందు, జైరాం, విశాల్, సుజయ్,సంగెం సిరి, ప్రసన్న, లయ, వర్ష తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు, బ్యాంకుల పదవీకాలం పొడిగింపు హర్షణీయం

■ ప్రభుత్వ సలహాదారు, ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన పాలకవర్గాలు







**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 15 (నవభూమి ప్రతినిధి):** సహకార సంఘాలు, బ్యాంకుల పదవి కాలం పొడిగింపు పట్ల తెలంగాణ కో ఆపరేటివ్ ఏక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు హర్షం వ్యక్తం చేశారు. సహకార సంఘాలు, కో ఆపరేటివ్ బ్యాంకుల పదవి కాలం ఆరు నెలలు పెంచడంతో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లను డీసీసీబీ చైర్మన్ లు, టీజీకాబ్ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీకాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు మాట్లాడుతూ సహకార సంఘాలు, కోఆపరేటివ్ బ్యాంకుల పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వానికి విన్నవించిన వెంటనే స్పందించి పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ డీసీసీబీల చైర్మన్ లు రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోజా రెడ్డి, వేంకటేశ్వర రావు పాల్గొన్నారు

# పార్కులో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

■ వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** పార్కులో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లో గల పటేల్ కుంట పార్క్ లో జరిగే అభివృద్ధి పనులలో భాగంగా శనివారం పార్క్ లో నీటి వసతులు సంబంధించి బోర్ వేస్తున్న పనులను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సభ్యులుతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పడిగేశ్వరరావు, చెన్నారావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు